తమిళనాడులో ఇద్దరు మంత్రుల రాజీనామా

కె పొన్ముడే వి సెంథిల్ బాలరాజు

చెన్నయ్ : తమిళనాడులో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వ మంత్రివర్గంలో ఇద్దరు మంత్రులు ఆదివారం రాత్రి రాజీనామా చేశారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి కె పొన్ముడే, రాష్ట్ర విద్యుత్, ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి సెంథిల్ బాలరాజు తమ పదవులకు రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిపాదన మేరకు వీరి రాజీనామాలను గవర్నరు ఆర్ఎన్ రవి ఆమోదించినట్లు రాజ్‌భవన్ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే మాజీ మంత్రి మనో తంగరాజ్‌ను కేబినెట్‌లో చేర్చుకోవాలని స్టాలిన్ ప్రతిపాదించారు. రాజ్‌భవన్‌లో ఈ నెల 28న సోమవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాజీనామాల అనంతరం పొన్ముడే నిర్వహించిన అటవీ శాఖ బాధ్యతలను పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి ఆర్ఎస్ రాజకన్నప్పన్‌కు విద్యుత్ శాఖ బాధ్యతలను రవాణా శాఖ మంత్రి ఎస్ఎస్ శివశంకర్‌కు, ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖను గృహ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎస్ మత్తుస్వామికి అదనంగా అప్పగించారు. పొన్ముడి, సెంథిల్ బాలరాజ్‌కు వ్యతిరేకంగా తీవ్ర కేసులు నమోదు కావడంతో, మంత్రిపదవుల్లో కొనసాగడంపై న్యాయస్థానం ఆక్షేపణలు వ్యక్తం చేసిన నేపథ్యంలో వారు ఇరువురు రాజీనామా చేయాల్సివచ్చింది.

కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న భద్రతా దళాలు

- విశాల మానవ నిర్మిత సొరంగాన్ని గుర్తించిన పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టలను భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. దండకారణ్యంలో అనుకూల పరిస్థితులు లేకపోవడంతో కర్రెగుట్టలకు మావోయిస్టు అగ్ర నేతలు తరలివెళ్లినట్టు నిఘావర్గాల సమాచారంతో గత ఆరు రోజులుగా పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు ఆదివారం భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందని తెలుస్తోంది. లోపల పెద్ద మైదానంతోపాటు నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచారం. కొన్ని నెలలపాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి.

కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చుని చెబుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం వరకు 90 కిలో మీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకుంటున్నాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాది కారులు వెల్లడించారు. శనివారం కర్రెగుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భారీ సంఖ్యలో మావోయి స్టులు మృతిచెందినట్లుగా ప్రచారం సాగినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు నిర్ధారించలేదు. ఇదిలాఉంటే, తెలంగాణ సరిహద్దుల్లో పరిస్థితులపై డిజిపి జితేందర్ ఆదివారం సరిహద్దు జిల్లాల ఎస్‌పిలు, నిఘా విభాగం అధికారులతో సమీక్షించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసులు, కేంద్ర హోం శాఖతో టచ్‌లో ఉండాలని సూచించారు. సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని, విఐపిల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీనియర్ ఐపిఎస్‌లకు సూచించారు.

దేనికైనా సిద్ధం

- నావికా దళం ప్రకటన

న్యూఢిల్లీ : 'ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా సరే..' తాము అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్నామని భారత నావికా దళం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆదివారం పోస్టు చేసింది. సరిహద్దులో ఉద్రికత్తల నేపథ్యంలో నావికా దళం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను నేవీ ఆదివారం పరీక్షించింది. సముద్ర జలాల్లో ఎప్పుడైనా.. ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ నేవీ సిద్ధమని తెలిపింది. మూడ్రోజుల క్రితమే భారత్ ఇదే సముద్రంలో మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం)తో సీ స్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించింది. గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీ స్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు.

స్వల్పకాలిక వీసాదార్లకు ముగిసిన గడువు

- పాకిస్తాన్‌కు తిరిగివెళ్లిన 537 మంది

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌తో సరిహద్దును మూసివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం స్వల్పకాలిక వీసాలున్న వారికి కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు ఈ నెల 27 (ఆదివారం)తో ముగిసింది. దీంతో ఇప్పటివరకు 537 మంది పాక్ జాతీయులు అట్టారీ-వాఘా సరిహద్దు మార్గంలో పాక్ వెళ్లిపోయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వీరిలో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులు ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 24 నుంచి భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు దేశం వీడటం ప్రారంభించారు. తొలి మూడు రోజుల్లో పరిమిత సంఖ్యలో వెళ్లిపోగా.. ఆదివారం ఒక్కరోజే 287 మంది పాక్ జాతీయులు వెళ్లిపోయారు. కొంతమంది ఎయిర్‌పోర్టుల ద్వారా వెళ్లే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే, పాకిస్థాన్‌కు నేరుగా విమాన సర్వీసులు లేనందున ఇతర దేశాలకు వెళ్లి.. అక్కడ నుంచి పాక్‌కు వెళ్లిపోయి ఉండవచ్చని సరిహద్దులో ఉన్న ప్రొటోకాల్ అధికారులు వెల్లడించారు. అయితే అట్టారీ సరిహద్దు ద్వారా 850 మంది భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చినట్లు చెప్పారు.

వెళ్లకపోతే మూడేళ్ల జైలు, రూ.3 లక్షల జరిమానా!

స్వల్పకాలిక 'సార్క్' వీసాదారులకు ఈ నెల 26నే గడువు ముగిసింది. మెడికల్ వీసాలు ఉన్నవారికి ఈ నెల 29 వరకు ఉంది. ఇక వీసా ఆన్ అరైవల్, బిజినెస్, ఫిల్మ్, జర్నలిస్ట్, ట్రాన్సిట్, స్టూడెంట్, విజిటర్ తదితర 12 విభాగాల వీసాదారులకు ఈ నెల 27 ఆదివారంతో గడువు ముగిసింది. కేంద్ర ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో ఉన్న పాకిస్థానీయులందర్నీ గుర్తించామని, వారిని తిరిగి పంపించేందుకు ఏర్పాట్లు చేశామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వెల్లడించారు. మీడియాలో వస్తున్నట్లుగా ఎవ్వరూ తప్పిపోలేదన్నారు. రాష్ట్రంలో 5050 మంది పాక్ జాతీయులు ఉండగా.. వారిలో స్వల్పకాలిక వీసాతో వచ్చిన వెయ్య మందిని వెళ్లిపోవాలని చెప్పామన్నారు.

- తెలంగాణలో 208 మంది పాక్ జాతీయులు ఉండగా.. వారిలో 156 మంది దీర్ఘకాలిక, 13 మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని డీజీపీ జితేందర్ వెల్లడించారు. మరో 39 మంది వైద్య, బిజినెస్ వీసాలపై వచ్చారని చెప్పారు.
- మధ్యప్రదేశ్‌లో 228 మంది ఉండగా.. వారంతా ఇప్పటికే వెళ్లిపోయినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఏప్రిల్ 30లోగా పాక్ జాతీయులను వెనక్కి పంపించే ప్రక్రియను పూర్తిచేస్తామని ఉత్తరప్రదేశ్ డిజిపి వెల్లడించారు.
- కేరళలో 104 మందికిగాను 99 మంది దీర్ఘకాలిక వీసా కలిగి ఉన్నారని, మిగతా ఐదుగురు టూరిస్టు లేదా మెడికల్ వీసా ఉన్నవారు ఇప్పటికే దేశం విడిచి వెళ్లారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.
- బీహార్‌లో ఉన్న 19 పాక్ జాతీయులంతా గడువులోగా వెళ్లిపోయినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.
- ఒడిశాలో 12 మంది, గోవాలో ముగ్గురు, గుజరాత్‌లో ఏడుగురు పాకిస్థానీయులు ఉండగా.. గడువులోగా స్వదేశానికి వెళ్లిపోవాలని సూచించినట్లు ఆయా ప్రభుత్వాలు పేర్కొన్నాయి. అయితే, గుజరాత్‌లో 438 మంది భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వ అధికారులు తెలిపారు.

పారిశుధ్య కార్మికుడు మరణిస్తే కుటుంబానికి రూ.30 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

శుభ్రపరుస్తూ మరణించిన వారి లెక్కలను 1993 నుంచి నేటి వరకు వెలికి తీయాలని పేర్కొంది. కార్మిక సంఘాలకు లేఖలు రాసి వారి నుంచి కూడా సమాచారం తెప్పించుకోవాలని ఆదేశించింది. తద్వారా వారి కుటుంబీకులకు పరిహారం చెల్లింపు, తగిన పునరావాస కల్పనకు ఆదేశాల జారీకి వీలవుతుందని తెలిపింది. మరణించిన పారిశుధ్య కార్మికులు ఎవరి ఆధ్వర్యంలో పనిచేసే వారో, వాళ్ల ఏజెన్సీలు ఏమిటో వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. ఈ వివరాలు అందిన తర్వాత మరణించిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించేలా పూర్తి స్థాయిలో ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది. వీటిని రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థల నుంచి ఆ పురపాలక శాఖ కమిషనరు సేకరించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

పారిశుధ్య కార్మికుల మృతికి బాధ్యులను చేస్తామని అధికారులకు హెచ్చరిక

కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థల అధికారులను కూడా పారిశుధ్య కార్మికుల మృతికి బాధ్యులను చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. ఆ అధికారుల సర్వీసు రిజిస్టరులో రిమార్కులు రాసేలా ఉత్తర్వులు జారీ చేస్తామని, భవిష్యత్‌లో వారు ప్రమోషన్స్ పొందాలని అనుకునేటప్పుడు సంజాయిషీ చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొంది.

కెనడాలో జనంపైకి దూసుకెళ్లిన కారు

- 11 మంది మృతి

ఒట్టావా : కెనడాలోని వాంకోవర్‌లో వేడుక జరుపుకుంటున్న జనంపైకి కారు దూసుకెళ్లడంతో 11 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటన స్థానిక కాలమానం ప్రకారం.. శనివారం రాత్రి 8.00 గంటల సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. లాపు-లాపు వేడుక సందర్భంగా పలువురు ఫిలిప్పీన్స్ కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో వాంకోవర్‌లోని ఇ-41 అవెన్యూ మరియు ఫ్రాసర్ వీధికి చేరుకున్న సమయంలో ఈ ఘటన జరిగింది. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిందా లేదా దాడి జరిగిందా అన్న అంశాన్ని అధికారులు నిర్ధారించాల్సి వుంది. నల్లటి ఎస్‌యువి కారు వేడుక కోసం అక్కడికి చేరిన జనసమూహంపై దూసుకువచ్చిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. డ్రైవర్ మానసిక వికలాంగుడిగా కనిపించినట్లు వెల్లడించారు.

అనుబంధం IV-A

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **సమ్మన్ క్యాపిటల్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలవబడిన) (CIN : L65922DL2005PLC136029)** (''సెక్యూర్డ్ క్రెడిటార్''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న ఈ కింద వివరించిన స్థిరాస్తిని, ఎ కె చౌదరి అలియాస్ అరమండ కోటయ్య చౌదరి (యజమాని, నవయుగ హోటల్) మరియు అరమండ లక్ష్మి రాజేశ్వరి నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **08.04.2025** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **07.04.2025** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLGUN00444755** కింద బాకీపున్న రూ. **99,73,643/- (తొంభై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు ''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా'' ప్రాతిపదికన **15.05.2025**న **05.00** పి.ఎం నుంచి **06.00** పి.ఎం గంటల మధ్య విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **1,00,00,000/-** (ఒక కోటి రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము (''ఇఎండి'') రూ. **10,00,000/-** (పది లక్షల రూపాయలు మాత్రమే) అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

గుంటూరు జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మున్సిపల్ వార్డు నం. 7, బ్లాక్ నం. 13, టి. ఎస్. నం. 493/2, ఎకరం 0.93 సెంట్ల నిస్తీర్ణంలో, టి. ఎస్. నం. 493/3లో, ప్రాపర్టీ డోర్ నం. : 24-1-22/1ఎ, ఎకరం 0.38 సెంట్ల విస్తీర్ణంలో. ఈ విధంగా ఉభయ నంబర్లు ఒకే భూమిలో ఎకరం 0.76 సెంట్లలో, దీనిలో300 చదరపు గజాల సైట్, ఐ. ఇ.,లో. సదరు ప్రాపర్టీకి హద్దులు ఇలా ఉన్నాయి :-

తూర్పు : జానం శ్రీలక్ష్మీకి చెందిన కాంపౌండ్ వాల్- 45.0 అడుగులు,
దక్షిణం : 12 అడుగుల వెడల్పు బజార్- 60.0 అడుగులు,
పడమర : బిట్ర సాంబశివరావుకు చెందిన కాంపౌండ్ వాల్- 45.0 అడుగులు,
ఉత్తరం : 20 అడుగుల వెడల్పు బజార్- 60.0 అడుగులు,

ఈ సరిహద్దుల సైట్ లోపల సకల సదుపాయాలు గల ఆర్. సి. సి. డూప్లెక్స్‌తో పాటు, 300 చదరపు గజాలు లేదా 250.83 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సైట్.

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు www.sammaancapital.com చూడండి. సంప్రదించవలసిన నం. : 0124 - 6910910, +91 7065451024; ఈ-మెయిల్ ఐడి : auctionhelpline@sammaancapital.com. బిడ్డింగ్ కోసం, www.auctionfocus.inకి లాగాన్ అవ్వండి.

సంతకం చేసినవారు
ఆథరైజ్‌డ్ ఆఫీసర్
తేదీ : 22.04.2025 సమ్మన్ క్యాపిటల్ లిమిటెడ్
స్థలం : గుంటూరు (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలవబడిన)

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
మెసర్స్ సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్, ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుటకు

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	29 జూలై, 2015
3.	ఇన్‌కార్పొరేట్ చేసిన/ రిజిస్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	U45203TG2015PTC099984
5.	కార్పొరేట్ డెటార్ రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రధాన కార్యాలయము (వర్తించునచో) చిరునామా	రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం.8-2-293/82/ఏ/1222/ఎఫ్4, కో-ఆపరేషన్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, రోడ్ నెం.36, జుబ్లి హిల్స్, హైదరాబాద్ - 500033, తెలంగాణ, ఇండియా.
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	25 ఏప్రిల్, 2025
7.	ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	22 అక్టోబర్, 2025
8.	ఇంటెరిమ్ రీజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కమలేష్ కుమార్ సింఘానియా IBBI/IPA-002/IP-N00023/2016-2017/10050
9.	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రీజల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	ఏవిఐ ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ ప్రైవేట్ లిమిటెడ్, బజరంగ్ కుంజ్, రూమ్ నెం.412 & 413, 2వ గ్రాండ్ లేన్, 4వ అంతస్తు, కోల్‌కతా-700012. Emali: Info@avipgroup.co.in
10.	ఇంటెరిమ్ రీజల్యూషన్ ప్రొఫెషనల్ వారిని సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	హైదరాబాద్ కార్యాలయం: Awfis వాసవి ఎంపిఎం, వాసవి ఎంపిఎం గ్రాండ్, అమీర్‌పేట్, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073 Email ID: cirp.sahitiinfratech@gmail.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	మే 9, 2025
12.	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) లో క్రెడిటార్లు తరగతులు, ఎదైనా ఉన్నచో	తరగతి(ల) పేరు 1. "హోమ్ బయర్స్"
13.	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహారించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	1) శ్రీ వెంకట్ నర్సంగరావు కల్వకోట 2) శ్రీ వేణుగోపాల్ కన్సా 3) శ్రీ వరంజన్ మిలియాల
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	వెబ్‌సైట్: http://www.ibbi.gov.in/home/downloads భౌతిక చిరునామా: ఎంట్రీ నెం.10లో పేర్కొన్న విధంగా

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **25.04.2025**న **సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించింది. **సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను **9 మే, 2025**న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలు చేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతరక్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదాఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి. ఎంట్రీ నెం.12 కి ఎదురుగా జాబితా చేయబడిన తరగతికి చెందిన ఫైనాన్షియల్ క్రెడిటర్, ఫారం సిఏలోని **"హోమ్ బయర్స్"** తరగతికి అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీ నెం.13 కి ఎదురుగా జాబితా చేయబడిన ముగ్గురు ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి తన ఎంపికను సూచించాలి.
తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

సం/-
కమలేష్ కుమార్ సింఘానియా
IBBI Regn No.: IBBI/IPA-002/IP-N00023/2016-2017/10050
ఇంటెరిమ్ రిసొల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 26-04-2025 మెసర్స్ సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క విషయంలో
ప్రదేశం: కోల్‌కత్తా AFA No. :AA2/10050/2/311225/203785 చెల్లుబాటు 31.12.2025 వరకు

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా : జి కార్పొ టెక్ పార్క్, 8వ అంతస్తు, కసర్ వడవల్లి, గోడ్‌బందర్ రోడ్డు, థానే, ఎమ్ హెచ్-400601

డిమాండ్ నోటీసు (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3(1) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13(2) క్రింద నోటీసు యొక్క వ్యత్యాసాయం నర్సిసి క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు **ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్)** నుండి వారు పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినందున దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. మరియు వారి ఖాతాలను అర్‌బిఐ కంపెనీ పుస్తకాలలో మార్గదర్శకాల ప్రకారం **నాన్-పర్ఫామింగ్ అసెట్స్**గా వర్గీకరించడమైనది. ఆ తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ **డిమాండ్ నోటీసును** జారీ చేసింది. ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చివరిగా తెలిసిన చిరునామాకు తత్వాలా పైన పేర్కొన్న మొత్తం మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొదలైన వాటిపై కాంట్రాక్టు రేటుతో మరింత వడ్డీతో పాటు మొత్తం బకాయిని తిరిగి చెల్లించమని వారిని కోరడమైనదని డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం డిమాండ్ నోటీసు ప్రచురణ ద్వారా కూడా అందించబడుతోంది.

క్ర సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత మరియు హామీదారులు/సహ హామీదారుల పేరు మరియు చిరునామా మరియు లోన్ ఖాతా నం.	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	తేది నాటికి/ డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1.	1. **సంగెపు వెంకట సాంబశివరావు,** డో.నం.582/బి పెద్దకాకాని, డో.నం.4-95 వద్ద, యాదవపాలెం, సినిమా హాల్ వెనుక వైపు, యాగంటి టవర్స్ వెనుక వైపు, పెదకాకాని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **2. సంగెపు తిరుపతమ్మ త్రివేణి,** డో.నం.582/బి పెద్దకాకాని, డో.నం.4-95 వద్ద యాదవపాలెం, సినిమా హాల్ వెనుక వైపు, యాగంటి టవర్స్ వెనుక వైపు, పెదకాకాని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **3. సంగెపు వెంకట సాంబశివరావు,** 4-31బి, పెదకాకాని, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **4. సంగెపు తిరుపతమ్మ త్రివేణి,** 4-31బి, పెదకాకాని, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **5. సంగెపు వెంకట సాంబశివరావు,** కేరాఫ్ డో.నం.4-441, పెదకాకాని, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. **లోన్ అకౌంట్ నం.: LNVIJLAP-06180008358 & LNVIJLAP-09200071722**	10-04-2025	22.04.2025	**రూ.20,89,346.87/-** (ఇరవై లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల నలభై ఆరు రూపాయల ఎనభై ఏడు మాత్రమే)**15.04.2025** వరకు బాకీ